నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | ఏప్రిల్ 8, 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్ సమక్షంలో వరంగల్ పార్లమెంటు నేతల సమావేశం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతల సమావేశం జరిగింది. శనివారం రాత్రి సీఎం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, పరకాల, స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణరావు, కె.ఆర్. నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినీరెడ్డి, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మహ్మద్ రియాజ్, వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, నాయకులు దొమ్మాటి సాంబయ్య, ఇనుగాల వెంకట్రాంరెడ్డి, నమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులకు బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించారు.





అనాథ పిల్లలకు అన్నదానం

నవతెలంగాణ-పర్వతగిరి

హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం మానసిక వికలాంగుల శిక్షణ మరియు పునరావాస కేంద్రంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ కుమారుడు కీర్తిశేషులు జాటోతో చేతన్ నాయక్ 14వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మానసిక వికలాంగులు, అనాథ పిల్లలకు అన్నదానం చేశారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికాంబ వికాస కేంద్రం నిర్వాహకులు బండ రామలీల మాట్లాడుతూ కీర్తిశేషులు చేతన్ నాయక్ పుట్టినరోజున మా కేంద్రంలో వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమని రామలీల అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్ పెద్ద కుమారుడు దినేష్ నాయక్ సతీమణి సుమిత్ర తో పాటు జాటోత్ ప్రేమ్, గుగులోత్ సురేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐఎంఏ వారి సేవలు ప్రశంసనీయం

బల్దియా కమీషనర్ అశ్విని తానాజి వాకడే
పారిశుధ్య సిబ్బందికి ఉచిత గుండె వ్యాధుల శిబిరం

నవతెలంగాణ-వరంగల్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సేవలు ప్రశంసనీయం అని బల్దియా కమీషనర్ అశ్విని తానాజి వాకడే అన్నారు.ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఐఎంఏ హల్ లో బల్దియా పారిశుధ్య సిబ్బంది కోసం ఐఎంఏ వరంగల్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వ్యాధుల శిబిరాన్ని కమీషనర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదం తో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని, నగరాన్ని ఎల్లవేళలా పరిశుభ్రం గా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్న పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం స్పందించి సామాజిక దక్పథంతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని,వేసవి కాలం దష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోను జాగ్రత్తల గురించి అవగాహన కలిగించడం తో పాటు సీఎంహెచ్ఓ సహకారం తో ఐఎంఏ వారు ఓ ఆర్ఎస్ ప్యాకెట్ లు అందుబాటు లో ఉంచేలా చూడాలని,14 మంది నిపుణులైన హృద్యోగ డాక్టర్ లతో సిబ్బంది కి స్క్రీనింగ్ పరీక్షలు కొనసాగించా లని కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ



సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి ఉచితంగా బీపి, షుగర్ పరీక్షలతో పాటు అవసరం మేరకు 2డిఎకో పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షు లు అశోక్ రెడ్డి, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్.రాజేష్ ఐఎంఏ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ అన్వర్, సెక్రెటరీ డాక్టర్ బింగి శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ దిడ్డి శ్రావణ్ కుమార్,డాక్టర్ అజీత్, ముహమ్మద్, డాక్టర్. నాగార్జున రెడ్డి, కార్డియాక్ డాక్టర్లు రామకష్ణ, నరేష్ కుమార్, మమత రెడ్డి, రామ్ రెడ్డి, షఫీ, రామ కష్ణారెడ్డి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



రూ.6లక్షలు నగదు పట్టివేత

నవతెలంగాణ-నర్సంపేట

వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ణటి పార్వతమ్మ వాహనంలో రూ.6లక్షలు పట్టుకున్నారు. ఆదివారం వరంగల్-నర్సంపేట రోడ్‌లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తుండగా పార్వతమ్మ వాహనంలో ఆరులక్షల నగదు ఉన్నట్టు పోలీసులు గుర్తించి డబ్బులు ఎక్కడివని పార్వతమ్మను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో డబ్బులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



చెక్‌పోస్టులతో పోలీసుల ప్రత్యేక నిఘా

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పర్వతగిరి పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీల కదలికలపై నిఘాను ఉంచారు.పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేలా బహుమతలు తరలింపుపై తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో పర్వతగిరి మండల కేంద్రము లో ఎస్సై జి. వెంకన్న నాయక్ అధ్వర్యంలో ప్రతీ రోజు విస్తతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్సై చెప్పారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి పోలీసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో పర్వతగిరి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దొడ్డ శ్రీనివాస్ తండ్రి సోమయ్య ఆదివారం మతి చెందగా జిల్లా పరిషత్ కో అప్షేట్ సభ్యులు మహ్మద్ సర్వర్ సోమయ్య పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీనివాస్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయనతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు మాసాని గోపాల్, మాజీ సర్పంచ్ ఏబీ తండా మాలోత్ ప్రమీలాగోపి నాయక్, మాసాని యాకూబ్, జిల్లా ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా గంటలగుంట బ్రిడ్జి నిర్మాణం

అధికారుల సాక్షిగా నాణ్యతకు తూట్లు
కొరవడిన ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

గిరిజన గుడాలకు వెళ్లే రహదారుల్లో వాగులు వంకలపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాలు నాసిరకంగా, నాణ్యతా లోపంతో కొనసాగుతున్నాయి. ఏళ్ల తరబడి లోతట్టు ప్రాంతాల ప్రజలకు వారధిగా ఉండాల్సిన కట్టడాల నాణ్యతకు తూట్లు పడుతున్నాయి. నాణ్యత లోపంతో నిర్మించబడుతున్నాయి .కొన్ని సంవత్సరాలైనా వరదలకు తట్టుకుంటాయ అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని బుటారం గ్రామ సమీపన భూటారం జంపన్న వాగుకు కలిసే ఒక నదిపై బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతుంది. వరదల సమయంలో ఈ లోయ నుండి ఎక్కువ మొత్తంలో వరద బీభత్సంగా ఉంటుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే గంటల గుంట, గుండెంగ వాయి, ఎలిసెట్టి పెళ్లి గ్రామాల ప్రజలకు రహదారి ఏర్పడుతుంది.వరదల సమయంలో ఈ గ్రామాలతో సంబంధాలు తెగిపోతాయి. ప్రతి సంవత్సరం కూడా ఇలానే జరుగుతుంది. కాగా ఈ వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి గత సంవత్సరమే నాలుగున్నర కోట్లు మంజూరయ్యాయి. కాగా అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనుల ఆలస్యం జరిగింది. సీతక్క మంత్రి అయిన కొన్ని రోజులకే బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు . బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్లను ఏర్పాటు చేయడం వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం చేపట్టడానికి నాలుగున్నర కోట్ల తో టెండర్ కాగా ఈ బ్రిడ్జి స్థలం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండిపోయింది. అప్రోచ్ రోడ్లకు ఫారెస్ట్ శాఖ ఒప్పుకోలేదు. దాంతో బ్రిడ్జి నిర్మాణానికి మూడున్నర కోట్లు నిధులు కేటాయించారు. నూగురు వెంకటాపురం మండలానికి చెందిన ఒకరు పనులను దక్కించుకున్నారు ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కానీ ఆర్ అండ్ బి శాఖ





ఉన్నతాధికారులు కానీ పనుల వద్ద ఉండటం లేదు. కేవలం ఒక వర్క్ ఇన్స్పెక్టర్లు పనుల పర్యవేక్షణలో ఉంచారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సిబ్బంది సహాయంతో వర్క్ ఇన్స్పెక్టర్లు కు మంచి మర్యాదలు చేస్తుండడంతో పనులు నాసిరకంగా నాణ్యత లేకుండా పనులు కొనసాగుతున్నాయి. కేవలం ఎప్పుడో ఒకసారి పనుల సమయం ముగిశాక సాయంత్ర సమయంలో అధికారులు వచ్చి చూసి ఆనంద పడిపోతున్నారు. నవతెలంగాణ శనివారం మధ్యాహ్న సమయంలో పనులను పరిశీలించడం జరిగింది. బ్రిడ్జి నిర్మాణం ఎత్తు 7 మీటర్లు, పొడవు 50 మీటర్లు, వెడల్పు 8 మీటర్లు, వాగు మధ్యలో నాలుగు పిల్లర్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. మొదటగా గ్రౌండ్ లెవెల్ స్థాయిలో మూడు ఫీట్ల ఎత్తుతో ఐరన్ జాలి అల్లి కాంక్రీట్ నిర్మాణంతో కాంక్రీట్ పనులు కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్ గ్రౌండ్ లెవెల్ స్థాయిలో ఉపయోగించే ఐరన్ సిమెంట్లు తక్కువ రేటు గల గ్రేడ్ వాటిని ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో మిల్లర్లో నుండి ఎక్కువ మొత్తం ఇసుకతో గల కాంక్రీట్ బేస్మెంట్ పై పోస్తున్నారు. కాంక్రీట్ ను పరిశీలిస్తే ఎర్రటి ఇసుక కనపడింది. 50 మీటర్ల పొడవున కూడా ఇలాగే కొనసాగినట్లు సమాచారం. ఇదేమిటని వర్క్ ఇన్స్పెక్టర్లు అడగగా డీఈ,ఎస్ ఈ లతో మాట్లాడుకోవాలని తెలిపారు. విషయాన్ని కాంట్రాక్టర్ దష్టికి తీసుకెళ్లగా అసలు నాకు ఆ పని మీద శ్రద్ధ లేదని అధికారుల ఒత్తిడితో పనిని ఒప్పుకున్నట్లు తెలిపారు. డిఈ రఘువీర్ను వివరణ కోరగా పనులు నాసిరకంగా ఉంటే తిరిగి జాలిని ఊడదీసి పనులు చేపడతామని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. గ్రౌండ్ లెవెల్లో అల్లిన ఇనుప జాలి ఊడదీసి మళ్ళీ కాంక్రీట్ ని పోయడం సాధ్యమేనా అనేది ప్రజలకు ఆశ్చర్యకరంగా మారింది. అవినీతి అక్రమాలకు పాల్పడడం అధికారులకు పరిపాటిగా మారిందని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి సీతక్కపైనే ఆశలు..

పల్లెలు,లోతట్టు ప్రాంతాల గిరిజనులను వరదల సమయంలో అదుకున్న సీతక్క గ్రామాలకు రహదారులను బ్రిడ్జి నిర్మాణాలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ప్రస్తుత బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. కాగా పనులు మాత్రం నాసిరకంగా కొనసాగుతున్నాయి .బ్రిడ్జి ఎంతకాలం ఉంటుందో తెలియని పరిస్థితి ఉంది మంత్రి సీతక్క పైనే పల్లె గిరిజనులు ఆశలు పెట్టుకున్నారు.

మరో కొండయి బ్రిడ్జిని తలపించనుందా!

గత సంవత్సరం వచ్చిన వరదలకు కొట్టుకుపోయిన కొండయ్ వాగు పై గల బ్రిడ్జిని ఆలోచిస్తే దాన్ని మాదిరిగానే బ్రిడ్జి నిర్మాణ పనులు కనిపిస్తున్నాయి. కొండాయి బ్రిడ్జి నిర్మాణంలో గ్రౌండ్ లెవెల్ స్థాయిలో పనులు నాణ్యతగా లేకపోవడంతో పిల్లర్లు ఒరిగి బ్రిడ్జి కుంగిపోవడం కాలక్రమేనా వరదలకు కొట్టుకపోవడం జరిగిందని నిపుణులు తేల్చారు. కండ్ల ముందు నాసిరకంగా నిర్మించిన కొట్టుకుపోయిన బ్రిడ్జి కనిపిస్తున్నప్పటికీ అధికారులు , కాంట్రాక్టర్ ఏమీ పట్టినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాలకులు పట్టించుకోకపోతే కొండాయి బ్రిడ్జికి పట్టిన గతే భవిష్యత్తులో ఈ బ్రిడ్జికి కూడా పట్టనుందని గిరిజనులు వాపోతున్నారు.



కొమ్మాలలో కొనసాగుతున్న సందర్శకుల రద్దీ

నవతెలంగాణ గీసుగొండ

ఉగాది పర్వదినంతో శ్రీరామనవమి వరకు కొమ్మాల జాతర ముగియనుండడంతో సందర్శకుల సందడి పెరిగింది. ఆదివారం దాదాపు లక్షకు పైచిలుకు సందర్శకులు పిల్లాపాపలతో లక్ష్మీనరసింహస్వామికి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు మాట్లాడుతూ ఉగాది రోజు సందర్శకుల రద్దీ ఎక్కువగా ఉంటుందని దానికి,. తగినట్టుగా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.



మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని లిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 30 రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.రంజాన్‌ను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చల్లూరు మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ్ నరసింహారెడ్డి, బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, పట్టణ అధ్యక్షుడు దేవాన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ఉడుత సరోజన, ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారద నారాయణ, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులతో ముస్లింలు పాల్గొన్నారు.

వడదెబ్బ...తస్మాత్ జాగ్రత్త...

అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
ముందస్తు జాగ్రత్తతో ఉపశమనం

నవతెలంగాణ-మల్హర్‌రావు

వేసవి కాలంలో ఎండలు మండుతున్న నేపథ్యంలో జనం ఇప్పటికే బెంబేలెత్తుతున్నారు. ఉదయం పది గంటలకు ఎండ తీవ్రత పెరుగుతుంది.ప్రతిరోజూ 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఉదయం 11 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్న పరిస్థితి.అత్యవసరం అయితే తప్పా ప్రజలు బయటకు రాని పరిస్థితి. ఒకవేళ ఎండలో వెళితే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది.

వేసవిలో డీహైడ్రేషన్ అధికంగా ఉంటుంది. రోజుకు కనీసం 15 గ్లాసుల నీళ్లు తాగాలి.ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీడన/చల్లని ప్రదేశంలో ఉండేందుకు ప్రయత్నం చేయాలి.ఆల్కహాల్, సిగరెట్,కార్బొనైటెడ్ వంటి వాటికి దూరంగా ఉండాలి.ఎండలో వెళ్ళేటప్పుడు కళ్లకు సన్ గ్లాసెస్, తలకు టోపి వంటివి ధరించాలి.వేడి వాతావరణంలో శారీరక శ్రమ కార్యక్రమాలు చేయడం మంచిది కాదు.ఒకవేళ చేస్తే ప్రతి 30 నిమిషాలకు ఒకేసారి 5 నిమిషాలు నీడలో ఉండేలా చూసుకోవాలి. ఆహారంలో ఎక్కువగా ద్రవపదార్థాలు ఉండేలా చూసుకోవాలి. ప్రయాణాల్లో సోడియం,ఎలాక్ట్రోలైట్ వంటి ద్రవనాలు మంచిది.



చేయకూడని పనులు.....

మండువేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత ఉన్న సమయంలో ఎక్కువగా తిరగరాదు. రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం తినవద్దకు.ఇంట్లో వండుకున్నవి మాత్రమే తినాలి. మాంసాహారం తగ్గించి తాజా కూరగాయలు ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలి.నిటిశాతం ఎక్కువగా పండ్లు,కూరగాయలను ఆహారంగా తీసుకోవాలి. పుచ్చకాయలు,కిరదోసా, కార్జుర, తాటిముంజలు, బీరకాయలు, సొరకాయలు వంటి వాటిలో నీటిశాతం పుష్కలంగా ఉండటమే కాకుండా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి.వీటివల్ల కడుపు నిండినట్లుగా అయి డైట్ కంట్రోల్ అవుతుంది.శీతల పానీయాలు అధికంగా షుగర్ వేసిన జ్యూస్ లు మ్యాంగో,సపోటా వంటివి తీసుకుంటే బరువు తగ్గిపోగా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.వేసవిలో ఆకలి తక్కువగా, దాహం ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియలో ను జీర్ణక్రియలోను తేడాలు వస్తుంటాయి.డైట్ పాటిస్తూ కాలానికి అనుగుణంగా ఆహారపదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండి బరువు నియంత్రించవచ్చు.నీరు,మజ్జిగ, కొబ్బరి నీరు ఎక్కువగా తీసుకోవాలి.

వడదెబ్బ లక్షణాలు....

వడదెబ్బ తగిలిన వారిలో కాళ్ల వాపులు,కళ్ళు తిరగడం, శరీర కండరాలు పట్టుకోవడం, తీవ్రంగా జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి.అధిక చెమట పట్టడం,తల తిరిగి పడిపోవడం వంటివి జరిగితే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి సత్వరమే వైద్యం అందించాలి.

ప్రాథమిక చికిత్స.....

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నిడకు తీసుకెళ్లాలి.చల్లని నీరు,ఐస్ తో ఒళ్ళంతా తుడువాలి.చల్లని గాలి తగిలేలా చూడాలి.ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరిబొండాలు, లేదా చిటికెడు ఉప్పు,చక్కెర కలిపిన నిమ్మరసం గ్లూకోజ్ ద్రవణం లేదా ఓరల్ డి హైడ్రేషన్ ద్రవణం (ఓఆర్ఎస్)త్రాగించవచ్చు.వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలోకి వెళితే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

ఏజెన్సీ లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

తాడ్వాయి : భానుడి వేడి భగ భగలు నిప్పులు కక్కుతున్నాయి. భగభగ మండే ఎండలతో జనాలు బేజారవు తున్నారు. వెళ్తే ఎండలు మండిపోతున్నాయి. గత వారం రోజుల నుండి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఎండలు తిరగాలంటే ఏజెన్సీ ప్రజలు భయంతో చెక్కుతున్నారు. ఉదయం 9 గంటలు అయితే చాలు ఉక్క పోత, చెమటలతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక చల్లని పదార్థాలు సేవిస్తున్నారు. మధ్యాహ్నం 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మేడారం జంపన్న వాగు, కొన్ని చిన్న చిన్న చెరువులు, కుంటలు ఎండిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన ప్రాణాలకు ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ తగలకుండా ములుగు ఏజెన్సీలోని రైతులు, కార్మికులు, దినసరి కూలీలు, తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బీజేపీ మతోన్మాదాన్ని ఓడించాలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మతోన్మాదానికి వ్యతిరేకంగా హనుమకొండ జిల్లాలోని హరిత హెూటల్లో వామపక్షాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న ఉదయం 10 గంటలకు జరిగే జిల్లా సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సిపిఐ జిల్లా కార్యదర్శిలు బోట్ల.చక్రపాణి,కర్రే బిక్షపతి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో వామపక్షాల సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల పైన విపరీతమైన నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతుందన్నారు. గతంలో ఇచ్చిన హామీలు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు వారు విమర్శించారు రైతులకు రుణమాఫీ చేయకుండా కార్పొరేట్ పెట్టుబడుదారులకు 60 కోట్లు రాయితీలు ప్రకటించిందని వారు పేర్కొన్నారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ఎల్ఐసి బొగ్గు విమానయానం బిఎస్ఎన్ఎల్ బ్యాంకు లను ప్రైవేటుపరం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి కొడగని.శివాజీ, ఎం సిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం.నాగార్జున, సిపిఐ (ఎంఎల్)న్యూ



డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల. బాలరాజ్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల.రాజు, రెడ్ ఫ్లాగ్ జిల్లా కార్యదర్శి సుదమల్ల భాస్కర్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ హకీమ్ నవిద్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య. సిపిఐ నాయకులు కే రవి, తదితరులు పాల్గొన్నారు



హీరో నవదీప్ 2.0 లవ్,మౌళి 19న విడుదల

నవతెలంగాణ- హన్మకొండ

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్‌గా 2.0గా కనిపించబోతున్న చిత్రం లవ్, మౌళి ఈ నెల 19న విడుదల కానున్నట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఆదివారం వరంగల్ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో నవదీప్ మాట్లాడారు. తమ స్వీయ అనుభవాలే ఈ సినిమా కథ, ఈ నెల 19న చిత్రాన్ని విడుదల చేస్తున్నామని, విభిన్న ప్రేమకథలు కోరుకునే ప్రేక్షకులందరికి మా లవ్, మౌళి మనసులకు హత్తుకుంటుందన్నారు. ఈ సమావేశంలో నవదీప్, ఫంకురి గిద్వానీ, భావనసాగి, మిర్చి హేమంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఆపిల్ హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ పెద్దమ్మగడ్డ రోడ్డులోని న్యూ ఆపిల్ హాస్పిటల్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి ఆసుపత్రి యాజమాన్యానికి విష్ణువర్ధన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యూ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ జియాయొద్దీన్ మాట్లాడుతూ 30పడకలతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అతి తక్కువ ధరలకే లేజర్ ట్రీట్మెంట్ చేస్తున్నామన్నారు. ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్స్, నెఫ్రాలజీ తదితర వైద్యులు సేవలు అందిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ రెహమాన్ ఖాన్, జనరల్ మెడిసిన్ నేహ తబుజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణవేత్తకు మంత్రి కొండా కృతజ్ఞతలు

నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అడవులు, వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యంగా అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తెలంగాణ అటవీశాఖ చేపడుతున్న చర్యలను గుర్తించి, ప్రశంసించినందుకుగాను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రముఖ పర్యావరణవేత్త ఎరిక్ సోల్హైమ్ కు కతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అటవీ శాఖ మరింత ఉత్తేజంతో పనిచేసేందుకు వారి మాటలు స్ఫూర్తినిస్తాయని మంత్రి అన్నారు. అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణకు తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న చర్యలను ప్రశంసిస్తూ ఎరిక్ సోల్హైమ్ ఆదివారం ఎక్స్ లో తన అభిప్రాయన్ని వ్యక్తం చేస్తూ పోస్ట్ చేశారు. అటవీ సిబ్బందికి అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవటం, మంటలను ఆర్పడం అత్యంత కష్టతరమైనదే కాకుండా సవాలుతో కూడుకున్నదని ఆయన అన్నారు. అడవుల్లో విస్తరిస్తున్న మంటలను ఆర్పుతున్న సిబ్బందిని హరిత సైనికులు (గ్రీన్ సోల్జర్స్) గా ఎరిక్ సోల్హైమ్ అభివర్ణించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు వ్యాపించకుండా వీరు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నందునే అడవులు, వన్యప్రాణులకు రక్షణ లభిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఎరిక్ అభినందనలు తెలిపారు.

డీజేల ఏర్పాటుకు అనుమతులు లేవు

హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

డీజేలు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని హనుమకొండ ఏసీపీ ఓ ప్రకటన తెలిపారు. అర్ధరాత్రి సమయాల్లో పెండ్లి ఊరేగింపు వేళ డిజెలు ఏర్పాటుకు అనుమతులు లేవన్నారు. ఎవరైనా డి.జె విని యోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజేల ద్వారా అధిక అధిక శబ్దాలు వస్తుండ డంతో హృద్రోగులు, వద్ధులకు ఆరోగ్య సమస్య ఉత్పన్నం కావడంతో పాటు పరీక్షల



వేళ విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తుండటంతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకు డిజేల వినియోగంపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇకపై నగరం డి.జె లు ఏర్పాటుకు అనుమతి లేదని తెలిపారు. డి.జెలు ఏర్పాటు చేస్తే డి.జెను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగడం గర్వకారణం

పూర్వ ఉపాధ్యాయుడు కేదాసి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హసన్‌పర్తి

పూర్వ విద్యార్థులు జీవితంలో ఉన్న తంగా ఎదగడం గర్వ కారణమని పూర్వ ఉపాధ్యాయుడు కేదాసి వెంకటేశ్వర్లు అన్నారు. మండల



కేంద్రంలో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆదివారం మహాత్మా గాంధీ విద్యాలయం 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో వివిధ హెూదాలలో ఉన్న పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా కలుసుకున్నారు. వారు చదువుకున్న పాఠశాల పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి గురువులు వెంకటేశ్వర్లు, నరేందర్, విజేందర్ రెడ్డి, సుధాకర్, కిరణ్, అంజద్ గురువులను విద్యార్థులు శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో నీటి సమస్య పరిష్కారం

నవతెలంగాణ-కమలాపూర్

బీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ఆందోళన చేసిన విషయం పత్రికలలో ప్రచురితం కావడంతో ఈ విషయంపై మిషన్ భగీరథ డీఈఈ స్పందించారు. ఆదివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సందర్శించి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసి కాలనీలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించారు. గత రెండు రోజుల క్రితం కాశింపల్లె బావి ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీకి నీటి సమస్య ఏర్పడిన విషయం తెలుసుకొని ఎస్సి హాస్టల్ వద్ద ఉన్న బోరు మోటర్‌ను రిపేర్ చేపించి బీసీ కాలనీ సమద్ధిగా నీటిని సరిపడా విడుదల చేశామని మిషన్ భగీరథ డిఈఈ శ్వేత తెలిపారు. రాబోయే రోజులలో నీటి సమస్య రాకుండా కాశీంపల్లె బావి వద్ద కొత్త బోర్‌ను వేసి కాశీంపల్లి బావిలో డంపింగ్ చేసి బావి నుండి మోటార్ ద్వారా కాలనీకి నీరును అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డిఈఈ శ్వేతం మాట్లాడుతూ ఎత్తు పల్లాలు ఉన్న ఇండ్లకు గేట్ వాల్వ్ బిగించి అందరికీ సమానంగా నీరు సప్లయ్ చేస్తామని తెలిపారు. ఎక్కడైనా పైపులు జామైతే



వాటిని మరమ్మతులు చేపిస్తామని తెలిపారు. నల్లా పైపుకు మోటర్లు బిగించి నీటిని ఎక్కువగా వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బీసీ కాలనీలో ఉన్న చేతి పంపులు త్వరగా మరమ్మత్తులు చేపించాలని అధికారులకు ఆదేశించారు. బీసీ కాలనీ నీటి సరఫరా చేస్తున్న వాటర్ మ్యాన్ సక్రమంగా పని చేయాలని హెచ్చరించారు.

పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం

ఆత్మీయ సమ్మేళనంలో పీఆర్‌టీయు

తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

పీఆర్‌టీయు తెలంగాణ ప్రాతినిధ్యం ద్వారానే రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని పిఆర్‌రెడ్డి కన్వెన్షన్ హాల్లో పిఆర్టియు తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 317 జీవో, స్పౌజ్ సమస్యలు, సిపిఎస్ రద్దు,పీఈ టి భాషా పండితుల సమస్య వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి పాఠశాలలో స్వీపర్ స్కావెంజర్ ఉండేటట్లు 1998, 2008 డీఎస్సీ సమస్యలు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపు తదితర ఎన్నో సమస్యల కోసం రాష్ట్రంలో పనిచేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు తెలంగాణ అని ఉద్ఘాటించారు. పిఆర్టియు - తెలంగాణ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో ప్రాతినిధ్యం వహిస్తూ సమస్యల పరిష్కారానికి కషి చేస్తుందని 317 జీవో , స్పౌజ్ సమస్య, సిపిఎస్ రద్దు వంటిని తప్పకుండా



నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ వర్గమంతా పి ఆర్ టి యు తెలంగాణ ను బలపరచాలని సూచించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా డీఈవో చంద్రమోహన్,రాష్ట్ర పి ఆర్ టి యు తెలంగాణ అధ్యక్షులు ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మహిళా ప్రతినిధి రత్నమాల,ఉమ్మడి వరంగల్లోని వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగీత, శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వరయ్య చారి, వెంకటేష్, రాకేష్ రెడ్డి, బుచ్చి రాములు, రఘు రెడ్డి, మురళి రవి, రామన్న నాయక్, తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్, అజయ్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూరు

సుదీర్ఘ కాలం తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకే వేదికపై పాలు పంచుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఈ అపూర్వ ఘట్టం ఆత్మకూర్ హై స్కూల్ లో జరిగింది. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 1998- 1999 పదవ తరగతి ఏ బి సి డి 4 సెక్షన్ లో 200 మంది పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై అప్పటి ఉపాధ్యాయులతో కలిసి వారి తీపి గుర్తులను పాలు పంచుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను, ఉపాధ్యాయులతో కలిసి నెమ్మరు వేసుకున్నారు. ఎన్నో మరుపురాని ఘట్టాలను గుర్తు చేసుకుంటూ వారి ఆనందాలకు అదుపు లేకుండా పోయింది. ఈ వేదికపై అప్పటి ప్రధానోపాధ్యాయులు పైడిముక్కల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో విలువ ఉండేదని ఇక్కడ చదువుకున్న విద్యార్థులే ఎన్నో ఉన్నత ఉద్యోగాలలో వ్యాపార రంగాలలో రాణిస్తున్నారని అన్నారు.కార్పొరేట్ విద్యా వ్యవస్థలు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను దెబ్బతీశాయన్ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా అభివద్ధి చేసుకునే బాధ్యత పూర్వ విద్యార్థులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే



ఉన్నత ఉద్యోగాలు రాణిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలను సరస్వతి నిలయాలుగా మార్చడానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, అప్పటి ఉపాధ్యాయులు నిర్మలాదేవి, రమణాచారి, వేణుగోపాల్, సాంబయ్య, మోహన్ రెడ్డి, రామస్వామి, జనార్దన్ రెడ్డి, గోపాల్‌రెడ్డి ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టమూల మలుపు వద్ద ఆదివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హన్మకొండ నుండి కరీంనగర్ వైపుగా వెళుతున్న కారు లారీని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తి మతి చెందాడు. వివరాల్లోకి వెళితే... మతుని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన గిన్నారపు రాజు (34) కూలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం కూలీ పనుల నిమిత్తం అనంతసాగర్ నుండి తన ద్విచక్రవాహనంపై హన్మకొండకు వెళ్తున్నాడు. మార్గ మధ్యలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారు లారీని ఓవర్ టేక్ చేస్తూ రాజు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీ కోట్టింది. దీంతో రాజు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం సహా కారు రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని తాకడంతో విద్యుత్ స్తంభం విరిగి రాజుకు తీవ్ర గాయాలు



అయ్యాయి. గాయపడ్డ రాజును స్థానికులు 108 అంబులెన్స్ వాహనంలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మతి చెందినట్లు అంబులెన్స్ మెడికల్ సేవకుడు ప్రకాష్ తెలిపారు. మతుని భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు.

బీఆర్ఎస్ ఎంపీ టికెట్ 'వంగపల్లి'కే ఇవ్వాలి

టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-హనుమకొండ

బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ టికెట్ టీఎస్ ఎంఆర్పిఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్‌కే ఇవ్వాలని టీఎస్ ఎంఆర్పిఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్‌ఖన్నా కోరారు. ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేంత వరకు మాదిగలను అనునిత్యం చైతన్య పరుస్తూ ఏకతాటిపై నడిపిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌కి అత్యంత నమ్మకంగా ఉంటూ మాదిగలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ వంగపల్లి శ్రీనివాస్‌కే ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేడ



స్వామి, సిలువేరు సుధాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయకుమార్, మంద రాజశేఖర్, గిన్నారపు అనిల్ కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్ నీళ్లు సరఫరా చేయాలి

రైతు సంఘం జిల్లా నాయకులు పుల్లూరి గోపాల్ రావు

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

ఎస్సారెస్పీ కెనాల్‌కు వెంటనే నీళ్లు అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు పుల్లూరి గోపాల్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు వండుతున్న క్రమంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మంత్రులు, ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని ఎస్సారెస్పీ కెనాల్ నీళ్లను 20 రోజులపాటు నీళ్లను సరఫరా చేసినట్లయితే వరి పొలాలు చేతికి వస్తాయని అన్నారు. నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే ఎస్సారెస్పీ నీళ్లను 20రోజుల పాటు అందిస్తే రైతులు, ప్రజలకు ఉపయోగపడుతాయని తెలిపారు.

రంగనాయకమ్మ సాహిత్య పురస్కారం అవార్డుల ప్రకటన

నవతెలంగాణ-హనుమకొండ

"చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక సాహిత్య పురస్కారం - అవార్డులను ఏప్రిల్ నెలాఖరులో హైదరాబాద్ లో అందించనున్నట్లు శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీరంగ స్వామి, ఉపాధ్యక్షులు పల్లె శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. తమ ప్రకటనకు స్పందించి విశిష్టాద్వైత సాహిత్య అవార్డు నిమిత్తం తమ పుస్తకాలను పంపించిన రచయితలకు, కవులకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డులకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్ శ్రీరంగాచార్య, ఆచార్య యస్.వి.రామారావు, శ్రీమాన్ ముదుంబై వరదాచార్య వ్యవహరించారని, వేదాంత దేశికులు - శ్రీదేవి మురళీధర్ (హైదరాబాద్) ను ఈ అవార్డు కు ఎంపిక చేసినట్లు, ఆళ్వారుల చరిత్ర పద్యకావ్యము - వేంకట రమణ మూర్తి (నంద్యాల), రాయరత్న మంజూష - గార రంగనాధం, (రాజాం శ్రీకాకుళం) లకు ప్రత్యేక పురస్కారాలు అందించనున్నట్లు వారు ఆ ప్రకటనలో తెలిపారు.



మతసామరస్యానికి ప్రతీకగా పకీర్ షావలి జాతర

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మతసామరస్యానికి ప్రతీకగా పకిరీషావళి జాతర ఘనంగా జరుగుతుంది. మండలంలోని దామర గ్రామంలో ఉగాది పర్వదినాన హిందూ, ముస్లింలు కలిసి నిర్వహించే పండగ పకీర్ షావలి జాతర. ప్రతి ఏటా ఉగాది పండుగ రోజున హిందువులందరూ, ఉదయం ఉగాది పండుగను జరుపుకొని పచ్చడ సేవించి పూజలు నిర్వహించిన అనంతరం, సాయంత్రం దామర గుట్ట పైన ఉన్నా పకిర్ శావళి వద్దకు ఊరేగింపుగా వెళ్తారు. ఎక్కడా లేని విధంగా హిందువులు ముస్లింలు కలిసి ఘనంగా నిర్వహించే పండగ మకిర్ షావలి జాతర. వివరాల్లోకి వెళితే, బ్రిటిష్ పరిపాలించే కాలంలో వరంగల్ జిల్లా ఆత్మకూరు వద్ద మిలటరీ క్యాంపు ఉండేది. అందులో డాక్టర్ గా పనిచేస్తున్న పకిరి షావలి గ్రామాలు పర్యటన చేస్తూ, దామర గ్రామాన్ని చేరుకున్నాడు. ఆయన చేరుకున్న క్రమములో, దామెర చుట్టుపక్క గ్రామాల్లో గత్తర కలరా సోకి వందలాది మంది చనిపోతుండడంతో, మనసు చలించిన ఆయన వారికి సేవలు చేస్తూ ఇక్కడే ఉండిపోయాడు. ఆయన తన ఆస్తి పాస్తులు అన్ని అమ్ముకొని, దామర మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజల కోసం వెచ్చించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దారు. దామరలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ కాలం గడిపాడు.ఈ క్రమంలో వద్ధుడైన ఆయన తాను ఉగాది పర్వదినాన మరణిస్తానని తన శవాన్ని దామర గుట్టపై ముస్లిం ఆచార ప్రకారం ఖననం చేయాలని ప్రజలకు తెలిపారు. అన్న ప్రకారం ఆయన ఉగాది పర్వదినాన మరణించాడు. అతనిని ముస్లిం పెద్దల సమక్షంలో, గుట్టపై తీసుకు వెళుతుండగా శవం మాయమై ప్రజలు విభ్రాంతికి గురయ్యారు. చేసేది ఏమి లేక ప్రజలు ఎవరి ఇళ్లకు వారు వెళ్లారు. ఆరోజు రాత్రి కొందరికి కలలో కనబడి తాను ఎక్కడికి వెళ్లలేదని దామర ప్రజల కోసం గుట్టపైనే ఉంటానని చెప్పాడు. అందరు కలిసి గుట్టపై వెళ్లి చూడగా అతని అక్కడ ఆయన సమాధి కనిపించిందని తెలుపుతారు. ఇప్పటికి కూడా ఆయన సమాధి పైన గోధుమ రొట్టె బెల్లంతో చేసిన మలిదముద్దలు (కందూరి) పెట్టిన తర్వాత జాతర ప్రారంభమవుతుంది. ఆయనను మొక్కుకొని ముడుపులు చెల్లిస్తామంటే దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని ప్రజల విశ్వాసం. సంతానం లేని వారు కూడా తమకు సంతానం కలిగితే ఉగాది పర్వదినాన నైవేద్యం పెట్టి జెండా కడతానని మొక్కుకుంటే, వారు కోరిన కోరికలు తీరుతాయని విశ్వాసం. కరీంనగర్, వరంగల్ జిల్లా నుండి సుమారు 30 వేల మంది వరకు హాజరై ముక్కులు తీర్చుకుంటారు. అదే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వారు బ్రతుకుతెరువు సూరత్ బొంబాయి వెళ్ళిన వారు సైతం మొక్కు కోసం ఉగాది రోజు వచ్చి ఆయన మొక్కులు చెల్లిస్తారు.

గుట్టపైకి మెట్లు ఏర్పాటు చేయాలి : రహీముద్దీన్ ముస్లిం మత పెద్ద

ప్రజలు పఖిర్షావలి వద్దకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ యువకులు తాడు సాయంతో పిల్లల్ని వద్ధుల్ని పైకి తీసుకు వెళ్లినప్పటికీ ఇబ్బంది ఉంటుంది కాబట్టి, ప్రభుత్వ పాలకులు పట్టించుకొని గుట్టపైకి మెట్లు వేయిస్తే పర్యాటక అభివద్ధి కేంద్రంగా అభివద్ధి చెందుతుందని తెలిపారు.



మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-చెన్న.రావుపేట

మండల పరిధిలోని ధర్మ తండా గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం రాత్రి చనిపోయిన అంగోత్ రమణి కుటుంబంకు ధర్మ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా శంకర్,ఆధ్వర్యంలో 50కేజీ లా బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్లాక్ ఉప అధ్యక్షులు భాస్కర్, మైనారిటీ అధ్యక్షులు అమీర్, ప్రచార కమిటీ అధ్యక్షులు రాజు, ఎస్టి సెల్ అధ్యక్షులు బోడ రవి, మంగ్య, బిక్షపతి, జానీ,రెడ్డి శ్రీను, భికనా, భద్రు,సాలమ్మ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మల్లంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ వేణుగోపాల్



నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని మల్లంపల్లి సబ్ స్టేషన్ పరిధి ఎక్స్ ప్రెస్ ఫీడర్, పందికుంట సబ్ స్టేషన్ పరిధి రాంసింగ్‌తండా ఫీడర్‌లలో నేడు(సోమవారం) విద్యుత్ సరఫరాలో అందరాయం ఉంటుందని మల్లంపల్లి ఏఈ వేణుగోపాల్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్తు లైన్ల మరమ్మత్తు పనులు చేయనుండడంతో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

సిబ్బందిని నియమించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, సిబ్బందిని నిబంధనల వేరకు నియామకాలు చేపట్టాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి బైరపాక శ్రీనివాస్ అధికారులను కోరారు. ఆదివారం స్థానిక ఎంం హెచ్ ఆస్పత్రిలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ మధుసూదన్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా రాపర్తి రాజు, శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత నెల మార్చి 28న మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మెడికల్ కాలేజీలలో టీచింగ్, సపోర్టింగ్ స్టాఫ్ నియమించేందుకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఇప్పటికే సంవత్సరాల తరబడి జిల్లా ఆస్పత్రి ఎంసిహెచ్ ఆస్పత్రులలో మెడికల్ కాలేజీలలో సిబ్బంది వివిధ కేటగి రీలలో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కొత్తగా నియమాకాలు చేపట్టిన సందర్భంగా వీరికే మొదటిప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వివిధ విభా గాల్లో కేటగిరి వారిగా పనిచేస్తున్న సిబ్బందికి జీవో ప్రకారం సర్దుబాటు చేసి కొత్తగా నియమాకాలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు ఈ కార్యక్ర మంలో మెడికల్ సిబ్బంది యూనియన్ నాయకులు, రామ్ దయాకర్, అమృత్ కుమార్, కే గోపాల్ కృష్ణ , కే సాదయ్య, మానస, రాజేష్, స్వప్న, సునిత, తిరుపతి, దేవి, రేణుక, సుశీల, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



'రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత'

నవతెలంగాణ-బచ్చన్నపేట

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాలలో ఎలాంటి అభివృద్ధికి నోసుకోలేదని అలాంటప్పుడు రాజ్యాం గాన్ని మార్చే కుట్ర కొన్ని పార్టీలు చేస్తున్నాయని, రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత అందరిదని జాతీయ మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో అంబే ద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాలను అనుసరించి భార తదేశ రాజ్యాంగాన్ని ఎంతోమంది మేధావులతో కలిసి రచిం చారని అన్నారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. జాతీయ మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్, తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర ఈనెల 2న అలంపూర్లో ప్రారంభమై రేపు హైదరాబాద్ మేడ్చల్‌లో ముగింపు సభ ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు,మేధావులు రాజకీయాలకు అతీతంగా అందరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తమ్మిడి మహేందర్, చిలుముల విజయభాస్కర్, మల్యాల రమేష్, సనాది క్రాంతి కుమార్, నర్సింగా శివకుమార్. బల్లె యాదగిరి, గొర్ల అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈని సస్పెండ్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో ఏఈ నిర్లక్ష్యం వల్ల విద్యుత్ ప్రమాదానికి గురై బైకాని శ్రీశైలం మృతిచెందాడని, మృతుడి భార్యకు విద్యుత్ శాఖలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, ఏఈని సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం తీగారమ్ గ్రామంలో బైకాని శ్రీశైలం భౌతికాయంపై సీఐటీయూ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు పా ల్గొని మాట్లాడుతూ... స్థానిక ఏఈని కాపాడేం దుకు సంబంధిత అధికారులు,కొంతమంది వ



క్తులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. శ్రీశైలం కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు జరుగుతున్న కార్మి కులకు భద్రత కల్పించకుండా విద్యుత్ శాఖ అధి కారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మండలంలో ఒక కార్మికుడు చనిపోతే కనీసం వారి కుటుంబాన్ని డీఈ పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. స్థానిక ఏఈ నిబంధనలకు విరుద్ధంగా ఎల్‌సి ఇవ్వడంతో విద్యుత్ ప్రమాదం జరిగిందని అన్నా రు. శ్రీశైలం కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేసి యా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో లైన్‌మెన్ కార్మికులు బాదావత్ లక్ష్మణ్, అబ్బోజు పూర్ణాచారి, కోట అనిల్ కుమార్, బొల్లి మహేందర్, కమలాకర్, మందుల శంకర్, తొట్టి సతీష్, భూక్య భాస్కర్, ఎనగందుల ప్రవీణ్, కత్తుల సోమన్న, పరశురాములు, అనిల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వమతాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-జనగామ డెస్క్

సర్వ మతాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రంజాన్‌ను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని భషారత్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజ



కవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సర్వ మతాలకు భారతదేశ నిలయంగా మారిందన్నా రు. సర్వమతాలు కలిగిన భారతదేశంలో మతా లు, ప్రాంతాలు వేరైనా ఐక్యంగా కలిసి, మెలిసి ఉండడం అభినందనీయమన్నారు. ముస్లిం మైనా ర్టీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, శ్యాం సుందర్‌రెడ్డి, భాస్కర్ గౌడ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే టీఆర్ఎస్ రైతు దీక్షలు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ

నవతెలంగాణ-జనగామ డెస్క్

రాజకీయ లబ్ధి కోసమే టిఆర్ఎస్ రైతు దీక్షలు చేపట్టిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావుతో కలిసి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు, ప్రజలు బీఆర్ఎస్‌ను చావు దెబ్బ తీసి, గుణపాఠం చెప్పినప్పటికీ తీరు మారలేదని అన్నారు. కళ్ళు లేని కబో దుల్లా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తవ్విన కాలువలను మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మతులు చేసి చెట్లను చెట్లను తొలగించి కాలువల్లో పూడికను తీసి రైతులకు అండగా నిలిచిందన్నారు. దేవాదుల కాలువ ద్వారా సాగునీరు అందే గ్రామాల రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాజకీయ డ్రామా కోసమే పంటలు ఎండిపోయాయని ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాల నలో పంటలు ఎండిపోతే పట్టించుకున్నారా, రైతులను పరామర్శించారా అని ప్రశ్నించారు. రైతులను మోసం చేసేందుకే రైతు దీక్షలు చేపట్టడం విడ్డూ రంగా ఉందన్నారు. భూగర్భ జలాలు అడుగంటితే కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం మాజీ మంత్రి ఎర్రబెల్లికి తగదన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఫోన్ టాపింగ్ తో పాటు శ్రీనిధి అక్రమాలపై మాజీమంత్రి జైలుకు వెళ్లక తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి బైరు



భార్గవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గుగ్గిళ్ల ఆదినారాయణ,మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు, సీనియర్ నాయకులు మదన మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

మాజీ ఎంపీ సీతారాంనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో జరిగిన ఎన్కౌంటర్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని మాజీ ఎంపీ అజ్మీర్ సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం మండలం లోని పసర గ్రామంలో కొండ్రెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్ హాలులో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు. వెంకటాపురం మండలంలో జరిగిన ఎన్కౌంటర్ పై ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఒకప్పుడు మావోయిస్టులు ప్రగతి భవన్‌ను పేల్చివేసి నిబద్ధతను చాటుకోవాలని మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రస్తుతం జరుగుతున్న ఎన్కౌం టర్లపై



ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. నిజమైన ఎన్కౌంటర్ ఆ బూటకపు ఎన్కౌంటర్ అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే ప్రజలకు ఎలా తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ 4 నెలల పరిపాలనలో రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుందని అన్నారు. కరువుతో రైతులు పంటలు ఎండి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని అన్నారు. కరువు మండలాలుగా ప్రకటించకపోవడం కరువు పై నివే దిక కేంద్రానికి పంపకపోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. ధాన్యానికి క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తానని, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, రైతు కూలీలకు 12 వేల సహాయం అందిస్తామని ఆచరణ సాధ్యం కానీ హామీలిచ్చి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి ఆర్థిక అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తాను అభివృద్ధి పరిచిన పనులపై సాక్షాలతో సహా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ములుగు గిరిజన యూని వర్సిటీ సాధనలోను సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం చేసిన ప్రయత్నంలోనూ తాను ముందున్నానని అ న్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావ డంలో ప్రయత్నం చేశానని అన్నారు. మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృంగిన వంతెనను 24 గంటల్లో మరమ్మతు చేయించామన్నారు. ఎంపీ ల్యాండ్స్ ద్వారా సీసీ నిర్మాణాలు చేపట్టడంతో ముందున్నానని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం జిల్లా ఇన్‌చార్జి నరోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ప్రచార కన్వీనర్ రుద్రారం సురేష్ పార్లమెంటు కో కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్ రావు జిల్లా మహిళా అధ్యక్షురాలు నామవరపు విజయలక్ష్మి మండల మహిళా అధ్యక్షురాలు అంకిరెడ్డి రమాదేవి కొత్త సుధాకర్ రెడ్డి సత్యనారాయణ నరేంద్రబాబు మండల కమిటీ నాయకులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవాబుపేటలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి బూడిది సదానందం గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యూనిక్యూ యూత్ అసోసియేషన్ పరామర్శ, ఆర్థికసాయం



నవతెలంగాణ-జనగామ డెస్క్

తరిగొప్పుల మండల పరిధి అక్కరాజుపల్లి గ్రామంలో యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని గ్రామానికి చెందిన యూనిక్యూ యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కరుణాకర్, గిరి, రవి, బన్నీ, రాజు, రవితేజ, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్యకు పీఆర్టీయూ శుభాకాంక్షలు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ఆప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గడ్డం సమ్మయ్య ఇటీవల పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం తెలంగాణ పీఆర్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య, భీకోజీ, మండల బాధ్యులు కిరణ్‌కుమార్, భీమా,బాలనర్సయ్య, మెతుకు రాజు, గోపికిషన్, మల్లేశం, పవన్, తదితరులు పాల్గొన్నారు.

కోడూరు శివకుమార్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న కోడూరు శివకుమార్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుచణ సిద్ధమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఆయనవెంట కుందారపు యాదగిరి ఏనుగుల రమేష్, తదితరులు ఉన్నారు.

తీన్మార్ మల్లన్న పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండల కేంద్రంలోని గూడూరు గ్రామానికి చెందిన తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ బ్రహ్మాచారి తండ్రి కాసోజు లక్ష్మయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని తీన్మార్ మల్లన్న పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కార్యదర్శి మాదం రజని కుమార్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గాడిపెల్లి యాకన్న జిల్లా టీం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | ఏప్రిల్ 08, 2024 | www.navatelangana.com

వాలీబాల్ కోచ్‌కు క్రీడాకారుల చేయూత

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఎంతోమందికి వాలీబాల్ క్రీడలో నైపుణ్యాన్ని పెంపొందించి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఇనుగుర్తి గ్రామానికి చెందిన సట్ల బిక్షపతి అనారోగ్యంతో బాధ పడుతుండగా క్రీడాకారులు ఆదివారం రూ.5,116లను ఆర్థికసాయంగా అందజేశారు. ఆయన వద్ద శిష్యరికం పొంది క్రీడాకారులుగా ఎదిగిన రమేష్, సంతు, ప్రవీణ్, శ్రీనివాస్ బిక్షపతి ఈ విషయాన్ని తెలుసుకొని ఆర్థిక చేయూతనిచ్చారు. త్వరలో మరింత మందితో కలిసి పెద్ద మొత్తంలో ఆర్థికసాయం అందించనున్నట్లు రమేష్ తెలిపారు. ఎంతోమందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దిన బిక్షపతి ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా దాతల సాయం, ప్రభుత్వ ప్రోత్సాహం కోసం నిరీక్షిస్తున్నారు.

హాస్టల్ పరిసరాల్లో దుర్గంధం

నవతెలంగాణ-చిన్నగూడురు



మండల కేంద్రంలోని కస్తూర్బా లేడీస్ హాస్టల్ నుంచి వేస్టేజ్ వాటర్ లీకేజీతో పరిసరాల్లో దు ర్గంధం వెదజ ల్లుతోంది. కస్తూర్బా లేడీస్ హాస్టల్లో కొద్ది నెలలుగా వేస్టేజ్ నీరు పైప్‌లైన్ లీకేజీ అవుతుండడంతో మురుగునీరు వీధిలోకి రావడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు. హాస్టల్ నిర్వాహ కులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. హాస్టల్‌లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి మురుగునీరు వీధిలోకి రాకుండా చూడాలన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ఈ నెల 10న 'కానూరి' 9వ వర్ధంతి సభ

నవతెలంగాణ-బయ్యారం

సాంస్కృతికోద్యమ కేతనం, విప్లవోద్యమాల చైతన్య దీప్తి కానూరి వెంకటేశ్వరరావు అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తారాచంద్ అన్నారు. ఆదివారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కానూరి వర్ధంతి సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానూరి తాత కలం ఎన్నో కథలు రాసిందని, మట్టిమనుషుల చెమట చుక్కల్ని సిరా చేసి పాటగా ఆటగా మలిచాడని, కానూరి గళం ఎన్నో వీరగాథలు పాడి ఉద్యమాలకు ఊయలయ్యిందని వారు అన్నారు. కానూరి వెంకటేశ్వరరావు స్థాపించిన అరుణోదయ ఎంతో మంది ప్రజాకళాకారులకు పురుడుపోసిందని కొనియాడారు. ఈ నెల 10న గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కానూరి తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం, ఎఐకెఎంఎస్ మండల నాయకులు టీరెడ్డి సంగన్న, పిడిఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, ఐఎఫ్టియు నాయకులు మురళి, కొదుమూరి నాగేశ్వరరావు, బిచ్చు, శేషు తదితరులు పాల్గొన్నారు.



రామయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-గార్ల

ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ అధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలలో తనవంతు పాత్ర నిర్వహించిన రామయ్య ఆశయసాధన కొరకు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో ఇటీవల మరణించిన సిపిఐ సీనియర్ నాయకులు పాతూరి రామయ్య సంస్మరణ సభలో ఆదివారం ముఖ్య అతిథులు గా పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై సిపిఐ నిర్వహించిన పోరాటాలలో గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న రామయ్య చురుకైన పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. రామయ్య మరణం పార్టీకి తీరని లోటని అయన ఆశయసాధనకొరకు కషి చేయడమే రామయ్యకు ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ముందుగా రామయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కట్టె బోయిన శ్రీనివాస్,మండల నాయకులు కె.బిక్షమయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు గౌని భద్రయ్య తదితరులు ఉన్నారు.



పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని సమత హైస్కూల్ లో 2006-2007 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఆదివారం ఉత్సాహం గా నిర్వహించారు. ఈ సందర్భంగా సమత హైస్కూల్ కరస్పాండెంట్ జవ్వాజి నరసింహారావు, ప్రధానో పాధ్యాయురాలు జవ్వాజి సరోజని మాట్లాడుతూ జీవితంలో గుర్తుండిపోయే మధురమైన క్షణాలు పాఠశాల స్థాయిలో నే ఉంటాయని చెప్పారు. ఒక మంచి పుస్తాకం 100 మంది మంచి మిత్రులకు సమానం కాని ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయంతో సమానమని చెప్పారు. పూర్వ విద్యార్థులు ఉద్యోగాలు,వివిధ వత్తులలో ఎన్ని పనులు ఉన్నప్పటికీ ఇలా ఒక వేదిక ను పంచుకుని చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారావు,నరేందర్, నాటి పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



ఐకమత్యంతో అభ్యర్థిని గెలిపించుకుందాం

- మండల పార్టీ అధ్యక్షుడు పంజాల దేవరాజ్ గౌడ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని గెలుపు కోసం ఐకమత్యంతో పని చేయాలని ఇనుగుర్తి మండల అధ్యక్షుడు పంజాల దేవరాజ్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నరేంద్రమోదీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని మానుకోట పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కానుకగా ఇద్దామని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాంచాని ప్రభాకర్ రెడ్డి, పటేల్ రవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాయపు సురేందర్, భోగ అనిల్, ముకుంద రెడ్డి, మట్ట ప్రభాకర్, డొంక శ్రీను, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యం కావాలి

21న మహబూబాబాద్‌లో జిల్లా సదస్సు
చేతి వత్తిదారుల సంఘం
రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్



ఈ నెల11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ 21వ తేదీన మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవనంలో నిర్వహించే పూలే అంబేద్కర్ జన జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని చేతి వత్తిదారుల రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబాబాద్‌లోని పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంవీ రమణ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని, మూడువేల ఏండ్ల కిందటి మను స్మతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుంది ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్, బీజేపీలు నేడు దేశభక్తి ఫోజు పెడుతున్నాయని విమర్శించారు. లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేషన్ శక్తులకు అమ్ముతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత, గిరిజన, బలహీన వర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ గర్వందర రాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, చేతివత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, లిగిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న, గొర్ల కాపరుల సంఘం జిల్లా నాయకులు గంద్రకోటి కుమార్, కల్లుగీత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు మండలి విక్రంగౌడ్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి లక్ష్మీనారాయణ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీల కోసం ఉత్తరాల ఉద్యమం

నవతెలంగాణ-గార్ల



ఉద్యోగ,ఉపాధి తదితర అవసరాల నిమిత్తం నిత్యం రైలులో ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు పెంచాలని సాధారణ బోగీల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు.ప్రతి రైలుకు అయిదు సాధారణ బోగీలు పెంచాలని డిమాండ్ చేస్తూ సాధారణ బోగీల సాధన సమితి ఆధ్వర్యంలో స్దానిక నెహ్రూ సెంటర్ లో ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమాన్ని ప్రారంభించారు. అనంతరం జంపాల విశ్వ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో అశోక్ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత, సుఖమయ ప్రయాణం కోసం ప్రతి రైలుకు అయిదు సాధారణ బోగీల ఏర్పాటు చేయుటకు సంబంధిత రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి రైలులో అయిదు జనరల్ బోగీలు ఉండాలని కోరుతూ ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యుదయ వాదులు,ప్రయాణికులు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం 200 ఉత్తరాలను రాసి పోస్ట్ బాక్స్ లో వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, పురప్రముఖులు సుందర్, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్ జైన్, యాదగిరి,వై. రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

దోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి..!

తూము మల్లయ్య
సంస్మరణ సభలో సిపిఐ (ఎం) జిల్లా
కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ



దోపిడీ లేని సమాజం కోసం కషి చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో తూము మల్లయ్య సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షత వహించాగా అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూము మల్లయ్య కార్మికుల హక్కుల సాధనకు పోరాడారని పేర్కొన్నారు. అంగన్వాడి, ఆశ, కార్మిక, కర్షక, ఉద్యోగ ,ఉపాధి కూలీల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే పోరాటంలో ముందుగా నడిచారన్నారు. తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోయినా హాస్పిటల్లో ఉండి కూడా ఎర్రజెండా పోరాటాలు నిర్వహణ పై ఆరా తీసే వారని తెలిపారు. దోపిడీ లేని సమాజం రావాలని నిరం తరం కోరుకునే వారిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిపీ (ఎం) జిల్లా నాయకుడు గునిగంటి మోహన్, బోల్లం అశోక్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు అవుల మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,సిపిఎం మరిపెడ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్, నాయకులు కొయ్యడ రామయ్య, అల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, షరీఫ్, నందిపాటి స్టాలిన్, చిన్ననాటి స్నేహితులు మేకల కష్ణయ్య, చెన్నబోయిన వెంకన్న, షరీఫ్, మల్లన్న భార్య తూము మీనమ్మ, కుమారులు విజయ్, ప్రుథ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనందరావు

నవతెలంగాణ-బయ్యారం



ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ఉపాధి కూలీల సమావేశం ఇర్రి బిక్షం అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ.. బిజెపి అధికారం చేపట్టిన నుంచి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి తక్కువ నిధులు కేటాయించి పని దినాలు వేతనం తగ్గించిందన్నారు. ఉపాధికి కూలీల కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, పనులు చేసే దగ్గర, టెంటు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మంద దేవదానం, కదారి విజయ, బియ్యనీ కమలమ్మ రాములు, సుగుణ, లచ్చమ, ముత్యాలు, వీరస్వామి, నాగేశ్వరావు, వెంకటయ్య రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

ప్రభ బండ్లతో ప్రారంభమైన ఉగాది జాతర

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఉన్న కొండలమ్మ దేవాలయంలో ఉగాది జాతర మహోత్సవాలు ఆదివారం ఎడ్లబండ్ల ప్రభల ప్రదర్శనతో అంగరంగవైభవంగా ప్రారంభ మయ్యాయి. కాకతీయుల అద్భుతమైన కట్టడాలలో పేరుగాంచిన కొండలమ్మ దేవాలయంలో నాలుగు రోజుల పాటు ఉగాది జాతర ఉత్సవాలకు ఆలయాన్ని అన్ని రకాలుగా ముస్తాబు చేశారు. సమీప గ్రామాలలో భక్తులు గత 70ఏండ్లుగా వస్తున్న ఆచార సాంప్రదాయాలను కొనసాగిస్తూ బ్యాండ్ మేళాలతో నత్యాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెంట్యాల శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు నారాయణ రెడ్డి, వి.వెంకటేశ్వర్లు, ఐ.వెంకటరెడ్డి, డి.సక్రు,సిహెచ్. ఎల్లయ్య,జి.సీతారాం, పి.వెంకటరమణ, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఘనంగా నందీశ్వరునికి అభిషేకం

నవతెలంగాణ మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం నందీశ్వరునికి ఘనంగా అభిషేకం నిర్వహించినట్లు ఆలయ పూజారి రంగావజ్జుల సుధాకర శాసి తెలిపారు దేవాలయంలో ప్రతినెలా మాస శివరాత్రి రోజున ఉదయం పార్వతి రామలింగేశ్వర స్వామికి ఘనంగా ప్రత్యేకంగా పంచామతలతో అభిషేకం నిర్వహిస్తామని తెలిపారు అలాగే సాయంత్రం నందీశ్వర స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం ఆలయ సహాయ పూజారి చిట్టా శ్రీకాంత్ శాస్త్రి చేతుల మీదుగా నిర్వహించినట్లు తెలిపారు ప్రతినెలా మాస శివరాత్రి రోజు శివాలయంలో అభిషేకాలు కొనసాగుతాయని తెలిపారు

10లీటర్ల నాటు సారా స్వాధీనం

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన నాటు సారాను స్వాధీనం చేసుకోని వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో పోలీసు లు పెట్రో లింగ్ నిర్వహిస్తున్న సమయంలో భూక్య వీరన్న అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లీటర్లు నాటు సారా ను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అక్రమంగా ఇంట్లో గాని, బెల్ట్ షాపు లలో అక్రమంగా మద్యం, నాటు సారా ను కలిగి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాయిలి గంగాధర్ తండ్రి రాయిలి వెంకన్న ఆదివారం అనారోగ్యంతో మతి చెందాడు. ఆదివారం మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హాజరై వెంకన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. శంకర్‌నాయక్ వెంట నీలం దుర్గేష్ గుండా వెంకన్న, మండల,గ్రామ భారాస నాయకులు తదితరులు ఉన్నారు.



ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతం

మహబూబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. పరీక్షలకు 116 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 91 మంది హాజరయ్యారని తెలిపారు. ఆరో తరగతి అడ్మిషన్ల పరీక్ష ఉదయం 10పాఠశాలలో నిర్వహించామని మధ్యాహ్నం 10 పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలి

మాజీ ఎంపీ బలరాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే తెలుగు నూతన సంవత్సరం ఉగాది నుండి తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని వర్షాలు పుష్కలంగా కురిసి సాగునీటితో పాడిపంటలు కలకలలాడాలని కేంద్ర మాజీ సహాయ మంత్రి బలరాం నాయక్ ఆకాంక్షించారు. ఆదివారం కొరవి మండల కేంద్రంలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దేవాలయ సిబ్బంది బలరాం నాయకుని ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మానవత్వం చాటిన పలువురు

నవ తెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలో సయ్యద్ యాకుబ్ పాషా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు నిన్న మతి చెందడం జరిగినది కాగా ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణం సహాయం గా, వాట్సాప్ మాధ్యమంలో, పెట్టిన పోస్ట్ ను చూసి, చెల్లించి పోయిన మనసున్న మహారాజులు, దాతలు, అతని దహన సంస్కారానికి, పువ్వులు, మరియు క్లాత్ ను, ఆర్థికంగా కొంత రూపాయలను అందజేశారు, ఈ కార్యక్రమం కోసం ముందుకు వచ్చిన జర్నలిస్టులకు, యాకుబ్ నాయక్ ను స్థానికులు అభినందించారు, జర్నలిస్ట్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మం, నా వంతుగా పోస్ట్ పెట్టాను, మంచి రెస్పాన్స్ వచ్చింది దాన సంస్కారానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్,పాష, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద మహాదేవపూర్ సీఐ రాజేశ్వర రావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఇటీవల పోలీసులకు మావోయిస్టులకు వరుస ఎదురు కాల్పులు జరగడంతో తెలంగాణ ప్రాంత పోలీసులు అప్రమత్తమై మేడిగడ్డ బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపడుతున్నారు. పలిమెల మండలం మారుమూల ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. సరియైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై భవానిసేన్, మహాదేవపూర్, పలిమెల ఎస్ఐలు ప్రసాద్ తామస్ రెడ్డి, చక్రపాణి, స్థానిక సివిల్ పోలీసులు, సీఆర్పీ పోలీసులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలోని జామ మసీదులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై మాట్లాడారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు దీక్షతో ఉపవాసం చేయడంపట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయిరామారావు, జెడ్పీటీసీస గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజబాబు మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్‌ఖాన్, సహకార బ్యాంక్ చైర్మన్ సల్లా తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, యూత్ నాయకులు మైనార్టీ యూత్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

- సీసీపీఎల్ టోర్నమెంట్ అభినందనీయం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

నవతెలంగాణ-చిట్యాల



క్రీడలు స్నేహ భావాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్(సీసీపీఎల్) నిర్వహణ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మైదానంలో నిర్వహిస్తున్న జయశంకర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈనెల 12 నుంచి ప్రారంభమయ్యే క్రికెట్ టోర్నమెంట్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. గెలుపు సహజమని క్రీడలతోపాటు తల్లిదండ్రుల ఆశయ మేరకు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అ న్నారు. నేటి తరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందిం చేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దధత్వం, మానసిక ఉల్లాసం పెంపొంద డంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయ న్నారు. క్రీడలు క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో విజయం కోసం కృషి చేయాలని అన్నారు. క్రీడాకారులు మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు ప్రతి క్రీడాకారుడు తమ నైపు ణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడా టోర్నీని నిర్వహిస్తున్న సిసిపిఎల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీసీపీఎల్ ప్రెసిడెంట్ చింతల మహేందర్, కార్యదర్శి పిట్టల అనిల్, వెల్పుల రాజకుమార్, గడ్డం సాయి నీతిన్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రామ చందర్, నాయకులు దొడ్డికిష్టయ్య, గడ్డం కొమురయ్య, రమేష్, సాంబశివుడు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డలో బాబా ఖాన్ ఏర్పాటు చేసిన అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ముంజల బిక్షపతి గౌడ్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా హాజరై మాట్లాడారు. బాబా ఖాన్ కొన్ని సంవత్సరాల నుండి పేదలకు, అనాథలకు అత్యవసర వస్తువులు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ బాబాఖాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అధ్యక్షులు ఎండీ బాబా ఖాన్, ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి దేవేందర్‌రెడ్డి, విక్రమ్, కాసిం తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ సైట్ ప్లాట్స్ పరిశీలించిన భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజి కల్పనలో భాగంగా మిగిలిన కొందరు భూ నిర్వాసితుల ఇండ్ల కోసం సర్వే 610, 614లో 8 ఎకరాల భూమి సేకరణలో భాగంగా ఆదివారం భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఆర్డీఓ మంగీలాల్ సైట్స్ పరిశీలించారు. అనంతరం కాపురంలో ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో పిడిఏఫ్ కింద గిరిజనులకు నూతనంగా నిర్మించిన ఇండ్లను, తొలగించిన ఇండ్లను నాలుగు ఇండ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి అవినాష్,తహశీల్దార్ రవి కుమార్, ఏఎమ్మార్ పిఆర్ఓ మల్లేష్, ఆర్ఐ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల విస్తత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యకర్తలే పార్టీకి పునాదిరాళ్లని ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా సైనికుడిలా పని చేయాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి ప్రజలకు తెలియ జేయాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు 50వేల మెజార్టీతో గెలిపించుకునేందుకు కార్యకర్తలు సిద్ధం కావాల న్నారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు 124 చెరువులు తెగినా పట్టించుకోలేదన్నారు. 40 వేల ఎకరాలు ఇసుక మేటలు పెడితే కన్నెత్తి చూడలేదని విమర్శించారు.గత పాలకులు వారి కంపెనీలకు, రహదారులకు ఇసుకను తరలించుకున్నారని ఆరోపించారు. మిగులు రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అనుకున్న గడువులోపు నెరవేర్చామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టెందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం పటిష్టంగా పనిచేస్తున్నదని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీని గెలిపించుకోవడం అందరి బాధ్యతన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండలం లోని ఎంజెపి, మోడల్ స్కూల్ విద్యార్థులకు సరియైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని, ఎన్నికల అనంతరం సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో భూపాలపల్లిని అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు. లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటంగూరి రాంనరసింహా రెడ్డి, గాజర్ల అశోక్, అప్పం కిషన్, తక్కళ్ల పల్లి రాజు,క్యాతరాజు రమేష్,లింగారవు, రఫీ, రవి, సుదర్శన్ గౌడ్, పున్నం చందర్ రావు, మహేందర్ రెడ్డి, శివారెడ్డి, ప్రకాష్ రావు, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్ రెడ్డి,స్వామి వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ సభ్యుడిగా బి రాజయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్-542 జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువజన అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ కోరిక మేరకు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ సభ్యుడుగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన అంబేద్కరిస్ట్, బహుజన వాదీ బండి రాజయ్యను నియామకం చేసినట్లు సొసైటీ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ,కాళేశ్వరం జోనల్ నాయకులు కుమార్ యాదవ్,బండి సుధాకర్‌కు రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మకాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, ఏఏప్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య, ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్ పాల్గొన్నారు.

ఘనంగా 'విశ్వదీప్తి '8వ వార్షికోత్సవం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో అంగరంగా వైభవంగా 8వ వార్షి కోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్, ఎంకె సుదర్శన్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు ఆహూతులను ఆకట్టుకు న్నాయి. ఎనిమిది ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు ఆంగ్లంలో విద్యానందిస్తూ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ సుదర్శన్‌ను పలువురు అతిథులు అభినందించారు. విద్యార్థులు చదు వుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. అనంతరం పలువురిని స న్మానించి, మెమొంటో బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, కొయ్యూర్ ఎస్ఐ సతీమణి స్వప్న, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి


- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి
- కొండపర్తి లక్ష్మయ్య గుత్తి కోయ గుంపు, ట్రెంచ్ పనులు అడ్డుకున్న గిరిజన సంఘం నాయకులు

నవతెలంగాణ - తాడ్వాయి



ఎన్నో సంవత్సరాల నుండి జీవిస్తున్న గుత్తికోయ ఆదివాసీ పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని, అటవీశాఖ అధికారులు ఆదివాసీలపై దాడులు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు, అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్ర పరిధిలో కొండపర్తి లక్ష్మయ్య గుంపులో పోడు భూములలో ట్రెంచ్ పనులను గిరిజన సంఘం, రైతు సంఘం, స్థానిక గుత్తికోయ నాయకులతో కలిసి ఆదివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ ఐడెంటి కార్డు పొంది, పోడు వ్యవసాయం, కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు. అలాంటి ఆదివాసి గుత్తి కోయల భూములలో ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ కొట్టడం, వలస ఆదివాసి గిరిజనులపై దాడులు చేయడం అనాగరిక చర్య అని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రానప్పుడు, వలస గుత్తి కోయ ఆదివాసిల పై మొసలి కన్నీరు కార్చారని, వారి ఓట్లతో గెలిచిన అనంతరం, ఇప్పుడు వారిని ఫారెస్ట్ అధికారులతో అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు గత ఎన్నో సంవత్సరాల నుండి జీవిస్తున్న వలస ఆదివాసి గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, సంఘం నాయకులు దాసరి కష్ణ, స్థానిక గుత్తి కోయ గిరిజన నాయకులు పోడెం లక్ష్మయ్య స్థానిక గుత్తి కోయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు అందజేత



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి కల్యాణోత్సవంలో భాగంగా స్వామివారికి 30 జతల పట్టు వస్త్రాలు పింగిలి సూర్యమ్మ రమేష్ చందర్‌రెడ్డి దంపతుల కుమారుడు సాదన్ రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు పరుపులు అందజేత

జీఎం హెచ్ఆర్ సెంచరీ మ్యాట్రిక్స్ పరుపుల కంపెనీ చేయూత



నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యార్థుల కోసం రూ.8 లక్షల విలువైన సెంచరీ పరుపులను బహుకరించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యార్థులకు సెంచరీ కంపెనీ సంబంధించిన జనరల్ మేనేజర్ అండ్ హెచ్ ఆర్ అడ్మిన్ వాతాటి ఉమేష్ సరిత ఎనిమిది లక్షల విలువైన 100 పరుపులను అందజేశారు. ఈ సందర్భంగా ఉమేష్ వాతాటి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి జ్ఞానం ముఖ్యమని అన్నారు. ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం బహుకరించిన సెంచరీ కంపెనీ అధినేతలకు ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుమలత జ్యోతి సందీప్ రెడ్డి, నిర్మలదేవి నర్సింహా రెడ్డి, కట్కూరి నరేందర్. బ్రిటానియా(ఎండీ) శ్రీ ప్రకాష్, గంగాధరి రాజు, రిటైర్డ్ ఆర్మీ జవాన్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

- కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామీణ ప్రాంతాల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధి అడ్వాలపల్లిలో కొయ్యూర్ ఎస్ఐ నరేశ్‌తో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధృవ పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, 2 టాటా ఏసీలు, 2 ట్రాక్టర్లు సీజ్ చేశారు. అక్రమంగా తయారు చేస్తున్న గుడుం బా స్థావరాలపై దాడులు నిర్వహించి 57 లీటర్ల నాటుసారా, 1600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 11 బిర్లు సీజ్ చేసి, గుడుంబా తయారు చేస్తున్న 4 గురిపై కేసులు నమోదు చేశారు. అనం తరం డీఎస్పీ మాట్లాడారు. ప్రజలు చట్ట వ్యతిరేక చర్యలు చేయకూడదని, యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోకూడదని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగర్జున రావు, మహాదేవపూర్ సిఐ రాజేశ్వర రావు, కొయ్యూరు కాటారం అభినవ్,సివిల్ అధికారులు, సీఆర్పీఎఫ్ ఫోర్స్, టిఎస్ఎస్‌పి ఫోర్స్ మొత్తం 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలుతున్న అడవులను రక్షించాలి



నవతెలంగాణ-గణపురం

ఎండలు అత్యధికంగా ఉండడంవల్ల అడవుల్లో చిన్న నిప్పు రవ్వలు పడి అంటుకొని కాలుతున్న అడవులను రక్షించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మహారాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం రోడ్డు పక్కన పశువుల కాపరులు బీడీ తాగి వేయడం వల్ల మైలారం గాంధీనగర్ గ్రామాల మధ్యలో ఉన్న అడవి అంటుకుంది. గమనించిన ధర్మ సమాజ పార్టీ నాయకులు మంటలు ఆర్పి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల కాపరులు అడవులలో వివిధ అవసరాలకు వెళ్లే వాళ్లు నిప్పును వేయకుండా వారు తాగిన బీడీలు, సిగరెట్ వేయకుండా ఉండాలన్నారు. అడవుల్లో ఉండే వన్యప్రాణులను జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, రేంజ్ ఆఫీసర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అడవులను కాలిపోకుండా వన్యప్రాణులు నీళ్లు లేక చనిపోకుండా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల ద్వారా దండోరా వేయించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఆస్తి కోసం భార్యను హతమార్చిన భర్త

నవతెలంగాణ-చిట్యాల



ఆస్తి కోసం భార్యను కొడుకుతో కలిసి దారుణంగా హతమార్చిన ఘటన మండలంలోని జడలపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం సీఐ మల్లేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం జడలపేటకు చెందిన కామని విజయలక్ష్మి(40) వ్యవసాయ కూలి. కొంతకాలంగా ఆమె భర్త చిరంజీవి చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో భార్య విజయలక్ష్మిపై ఉన్న రెండు ఎకరాల భూమిని తనపై రిజిస్ట్రేషన్ చేయించాలంటూ తరచూ వ గొడవ పడేవాడు.ఎనిమిది సంవత్సరాల క్రితం చంపడానికి ప్రయత్నిస్తే విజయలక్ష్మి తప్పించుకుంది. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి సక్రమంగా ఉంటానని చిరంజీవి ఒప్పుకొని తిరిగి జీవనం కొనసాగించాడు. శనివారం పన్నాగం ప్రకారం ఆయన పెద్ద కుమారుడు గణేష్ సహాయంతో ఒంటరిగా ఇంట్లో ఉన్న విజయలక్ష్మిని అతి దారుణంగా హత్య చేసి ఇంటికి తాళం వేసి పరార య్యారు. అంతకుముందే మృతురాలి సోదరి అనితకు మీ అక్క ఆరోగ్యం బాగా ఉండడం లేదని సమాచారాన్ని అందించారు. ఆమె గ్రామానికి చేరుకొని ఇంటికి రాగా తాళం వేసి ఉంది. గ్రామస్తుల సాయంతో తాళాన్ని తొలగించి చూసేసరికి విగత జీవిగా విజయలక్ష్మి మృతిచెంది ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసు దర్యాప్తు చేపట్టి నిందితులను చిట్యాల మండల కేంద్రంలోనీ శివారులో పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారు. దీంతో వారిని రిమాండ్‌కు పంపనున్నట్లు సీఐ తెలిపారు.